నేటిధాత్రి
తెలుగు వార్తా పత్రిక
మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి
బుధవారం 2-04-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 06 రూ॥ 6.00




# మమతా బెనర్జీలో పెరుగుతున్న అసహానం






- •వెంటాడుతున్న ఓటమి భయం
- •మితిమీరిన బుజ్జగింపు రాజకీయాలు మొదటికే మోసం తెస్తాయా?
- •ఆర్జీకర్ ఆస్పత్రి సంఘటన తర్వాత హిందూ ఓటర్లలో స్పష్టమైన మార్పు
- •తృణమూల్ వైఖరిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం
- •వామపక్ష హిందూ ఓటర్ల ఆలోచనలో మార్పు
- •శ్రీరామనవమి ర్యాలీల ద్వారా హిందువుల ఐక్యతకోసం వ్యూహం
- •రాష్ట్రవ్యాప్తంగా 20వేల ర్యాలీల నిర్వహణకు నిర్ణయం
- •ఎప్పటిలాగే అనుమతివ్వని మమతా ప్రభుత్వం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీలో ఇటీవల పెరిగిపోతున్న అసహన తీవ్రతను గమనించవచ్చు. ఒకవిధంగా చెప్పాలంటే ఆమె తీవ్ర ఒత్తిడిలో వున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలోని హిందువుల్లో పెరుగుతున్న జాగృతి స్పష్టంగా కనిపిస్తుండటంతో ఆమెలో ఒకవిధమైన ఆందోళన కనిపిస్తోంది. గత ఇరవయ్యేళ్ల పాలనలో ఆమె హిందువుల పండుగులకు ఏనాడు ఆంక్షలు విధించకుండా అనుమతులు ఇవ్వలేదు. ఇందుకు కారణం ముస్లింల ఓట్లు. ముస్లింల ఓట్లు గంపగుత్తగా పడతాయి కనుక ఆమె ఈ వర్గంవారిని సంతృప్తిపరచేందుకోసం వారికి అను కూల నిర్ణయాలు తీసుకుంటూ రావడం గమనార్హం. 2011 జనగణన ప్రకారం రాష్ట్రంలో ముస్లింల శాతం 27శాతం కాగా ఇప్పుడు దాదాపు 40శాతం వరకు చేరుకుంది. ఈ నేపథ్యంలో చీలిపోయే హిందువుల ఓట్లకంటే, ఏకమొత్తంగా పడే ముస్లింల ఓట్లు మమతా బెనర్జీని అధికారంలో నిలుపుతాయి. ఇదిలావుండగా రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న లక్ష్యంతో ముందు కెళుతున్న బీజేపీ హిందూ ఓట్లను సుసంఘటితం చేసే యత్నాలు గట్టిగా ప్రారంభించింది. గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని మరీ అడుగులు ముందుకేస్తోంది. గతంలో వచ్చిన 38.5శాతం ఓట్లశాతానికి మరో ఐదు లేదా ఏడుశాతం ఓట్లు అధికంగా సాధించగలిగితే అసెంబ్లీలో పాగా వేయవచ్చున్నది పార్టీ వ్యూహం. ఇదే సమయంలో మమతా బెనర్జీ ప్రభుత్వ హయాంలో అవధులు లేని స్థాయికి చేరుకున్న అవినీతి, అత్యాచారాలు, హత్యలు, ఆర్జీకర్ ఆసుపత్రి సంఘటన వంటివి హిందువుల్లో తీవ్ర వ్యతిరేకతను పెంచేశాయి. ఈ వ్యతిరేకతను తనకు అనుకూలంగా మలచుకునేందుకు బీజేపీ ఇప్పటినుంచే వ్యూహాలు పన్నుతోంది.

ఈ వ్యూహంలో భాగంగా వచ్చే శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా కోటిమందితో రాష్ట్రంలో పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహించాలని ప్రణాళికను సిద్ధం చేసింది. గతంలో మాదిరిగానే పోలీసు లు శాంతిభద్రతల సమస్యను చూపుతూ ఇందుకు అనుమతినివ్వలేదు. ఉదాహరణకు శ్యాంపూర్‌లో రెండు–మూడు లక్షలమంది హిందూ జనాభా వుంటే, ఇక్కడ ర్యాలీలో కేవలం 2000– 2500 మంది మాత్రమే పాల్గనాలని పోలీసులు ఆంక్షలు విధించడం ఇందుకు గొప్ప ఉదాహరణ. ఇటు వంటి మితిమీరిన ఆంక్షలు రాష్ట్రవ్యాప్తంగా విధించడంతో విపక్షనేత సుబేందు అధికారిఇప్పుడు ప్రభుత్వంపై నేరుగా విమర్శల దాడిని పెంచారు. రాజ్యాంగంలోని 25–28 అధికరణ లు ప్రసాదిస్తున్న మతస్వేచ్ఛను మమత ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ఆయన ఎదురుదాడికి ది గారు. 'సనాతని'లను ఎక్కడికక్కడ అడ్డుకోవడం, అణచివేయడం మమతా ప్రభుత్వానికే చెల్లిం దంటూ ఆ యన ఆరోపించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా శ్రీరామనవమికి కోటి మందితో ర్యాలీలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓట్లకోసం ఆమె జిహాదీ మూకలకు మద్దతు పలుకుతూ హిందువులపై దారుణంగా అణచివేత చర్యలకు పాల్పడుతున్నదన్నారు. ఆ యన విమర్శల మాట ఎట్లావున్నా, రాష్ట్రంలోని హిందువుల్లో గతంలో ఎన్నడూలేని విధంగా ఒకరమైన చైతన్యం వచ్చిందనే చెప్పాలి. హిందువుల ఓట్లు కాంగ్రెస్, వామపక్షాలు, బీజేపీల మధ్య చీలిపోయి వుండటం తృణమూల్ కాంగ్రెస్‌కు వరంగా మారింది. ఇదే సమయంలో ముస్లింల ఓట్లు గంపగుత్తగా సాధించడంతోపాటు, తనకు పడే హిందూఓట్లు ఆమె అధికారాన్ని చెక్కుచెదర కుండా కాపాడుతున్నాయి. కానీ ఆర్జీకర్ ఆసుపత్రి సంఘటనతో ఒక్కసారిగా రాష్ట్ర ప్రజల ఆలోచనా సరళిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. వామపక్షాలు సోదిలోలేకుండా పోయినా, వారికున్న హిందూ ఓటర్లు ఇప్పుడు తమ అభిప్రాయాన్ని మార్చుకొని బీజేపీకి అనుకూలంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**తనను నిర్లక్ష్యం చేసినందుకు**

కాంగ్రెస్ పార్టీ గత ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని కోలుకోలేని దెబ్బకొట్టింది. ఇదే పంథా పశ్చిమ బెంగాల్‌లో కూడా అనుసరించాలన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు వామపక్షాలతో కలిసి తృణమూల్ కాంగ్రెస్‌కు స్నేహపూర్వక మద్దతు ఇచ్చినా, మమత తమను ఎంతమాత్రం ఖాతరు చేయకపోవడం కాంగ్రెస్ అధినాయకత్వానికి మింగుడుపడటంలేదు. ఈసారి కాంగ్రెస్ ఓటుబ్యాంకు, తృణమూల్‌కు అనుకూలంగా ఓటు వే యనట్లయితే ఆమేరకు మమతా బెనర్జీకి నష్టం వాటిల్లే అవకాశాలే ఎక్కువ. ఎంత ముస్లిం ఓట్లు గంపగుత్తగా పడినా, హిందూ ఓట్లు రాకపోతే మమతా బెనర్జీ అధికారంలోకి రావడం కష్టం. తాజా పరిణామాల నేపథ్యంలో వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీల ఓట్లు బీజేపీకి బదిలీ అయ్యే అవకా శాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే తృణమూల్ పుట్టి మునగడం ఖాయం.

ఈ పరిణామాలన్నింటిని దృష్టిలో వుంచుకొని బీజేపీ నాయకుడు సుబేందు అధికారి ఇప్పుడు నే రుగా సనాతని, హిందూత్వలకు అనుకూలంగా తన ప్రసంగాల వాడిని పెంచారు. 'జో హమారే సాత్, హమ్ ఉన్‌కే సాత్', 'సబ్‌కా సాత్, సబ్‌గా వికాస్' నినాదాలతో 2024 జులైనుంచి ఆయనతన ప్రసంగ ధోరణినే పూర్తిగా మార్చివేశారు. కొన్ని సందర్భాల్లో 'కేవలం హిందువులు మాత్రమే హిందూస్తాన్‌ను పరిపాలిస్తారు' అంటూ నినాదాలిస్తున్నారు. బహుశా ఈ దూకుడుకు ప్రధానకారణం వామపక్షాలు, కాంగ్రెస్ ఓటు బ్యాంకులోని హిందూ ఓటర్లను ఆకర్షించడానికేనని చెప్పక తప్పదు.

నిజం చెప్పాలంటే 2019 పార్లమెంట్ ఎన్నికలనుంచి తృణమూల్ కాంగ్రెస్‌ను సవాలు చేసే స్థా యికి బీజేపీ ఎదిగింది. నాటి ఎన్నికల్లో ఏకంగా 40.7% ఓట్లతో 18 లోక్‌సభ స్థానాల్లో (మొ త్తం 42సీట్లు) గెలుపు సాధించింది. 2014లో పార్టీకి రాష్ట్రంలో కేవలం 17శాతం ఓట్ల మద్దతు మాత్రమే వుండేది. కేవలం రెండు అసెంబ్లీ సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చేంది. ఇక 2016లో అ సెంబ్లీలో మూడు సీట్లకు పరిమితమైన బీజేపీ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 77 స్థానాలను గెలుచు కొని తృణమూల్‌కు సవాల్ విసిరింది. అప్పుడు పార్టీకి లభించిన ఓట్లశాతం 38.14%.

ఇక తృణమూల్ కాంగ్రెస్ విషయానికి వస్తే 2021 ఎన్నికల్లో 48.02% ఓట్లతో 215 అసెంబ్లీ సీట్లను గెలుచుకుంది. ఇక 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతం 38.73 శాతానికి పడి పోవడంతో పదిలోక్‌సభ సీట్లను కోల్పోయి 12 సీట్లకు పరిమితం కాగా, టీఎంసీ 29 స్థానాల్లో (45.76% ఓట్లు) గెలిచింది.

పై గణాంకాలను పరిశీలిస్తే మరో ఆరు లేక ఏడుశాతం ఓట్లు సంపాదిస్తే బీజేపీకి అధికారాన్ని చేజిక్కించకునే అవకాశాలు అధికం. ఈ నేపథ్యంలోనే 'సనాతని' వాదంతో అన్ని పార్టీలకు చెందిన హిందూ ఓటు బ్యాంకులపై బీజేపీ దృష్టిపెట్టింది. వచ్చే శ్రీరామనవమికి కోటిమందితో ర్యాలీ నిర్వహించాలని తలపెట్టడం ఈ వ్యూహంలో భాగమే. ఈ నేపథ్యంలోనే శ్రీరామనవమి సంద ర్భంగా ఏప్రిల్ 6వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కోటిమంది హిందువులతో 20వేల ర్యాలీలు నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. గతంలో శ్రీరామనవమి ర్యాలీలపై పుర్బా మిడ్నాపూర్ జిల్లాలోని ఈగ్రాలో మరియు ఇదే జిల్లాలోని శ్యాంపూర్‌లో దుర్గామాత విగ్రహాల విధ్వంసాలు జరిగిన అంశాలపై ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 8న ఈగ్రాలో, ఏప్రిల్ 7న శ్యాంపూర్‌లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తామని చెప్పడం గమనార్హం.






# నేటిధాత్రి


తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం





బుధవారం 2-04-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 06 రూ॥ 6.00

## ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

ప్రధాని మోడీతో భేటీ

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు- సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## నేడు పార్లమెంట్ ముందుకు


# వక్ఫ్ బిల్లు




- సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్
- బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- పార్లమెంటుకు హాజరు కావాలని ఎన్‌డిఎ ఎంపిలకు ఆదేశం

**న్యూఢిల్లీ,నేటిధాత్రది:**
దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం

12లో






## సంపద సృష్టించి పేదలకు ఇస్తాం

- ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు
- 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది లక్ష్యం
- 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తాం
- కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**బాపట్ల,నేటిధాత్రి:**
కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బాపట్ల జిల్లాలో పర్యటించిన సీఎం.. చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు

12లో



## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

- నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా

12లో

## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

- ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
- రజతోత్సవ సభపై వరంల్ నేతలో కేసీఆర్ చర్చ

**గజ్వేల్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం



జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



## వైసీపీ కార్యకర్త హత్య

కుటుంబానికి జగన్ పరామర్శ

**అమరావతి,నేటిధాత్రి:**
శ్రీ సత్యసాయి జిల్లాలోని రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో గత రెండు రోజుల క్రితం హత్యకు గురైన వైఎస్సార్ కాంగ్రెస్

12లో

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం



- పచ్చివడ్ల పంటను అమ్ముకోవద్దు
- తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు
- వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట,నేటిధాత్రి:**
అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

12లో

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం



- ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని

12లో

## పాస్టర్ మృతిలో తప్పుడు ప్రచారం



- రాజమండ్రిలో వ్యక్తి అరెస్ట్..రిమాండ్
- పాస్టర్ మృతిపై వీడిన అనుమానాలు

**రాజమండ్రి,నేటిధాత్రి:**
పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి అరెస్ట్ అయ్యాడు. రాజమండ్రిలోని

9లో

## కక్షపూరిత కేసులకు భయపడేది లేదు

- మా కుటుంబంపై కక్షతో వరుస కేసులు
- అయినా జగన్ వెంటే నడుస్తామన్న పేర్ని నాని




**మచిలీపట్నం,నేటిధాత్రి:**
తమపై ఎన్ని కక్షపూరిత కేసులు పెట్టినా భయపడేది లేదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మంగళవారం మచిలీపట్నంలోని తన నివాసంలో ఆయన

9లో

## విధ్వంసం మీ ఏకైక నినాదం!



- పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు
- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక

12లో

## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్

12లో



## సన్నబియ్యం పంపిణీలో తేడారాకుండా చూడాలి

కలెక్టర్లను ఆదేశించిన సీఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన

12లో

## అత్యాచారం కేసులో మతబోధకుడికి జీవితఖైదు

దోషిగా తేల్చి శిక్ష విధించిన మొహాలీ కోర్టు

**చండీగఢ్,నేటిధాత్రి:**
అత్యారం కేసులో పంజాబ్‌కు చెందిన ప్రముఖ మతబోధకుడు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ బాజిందర్ సింగ్‌కు జీవితఖైదు పడింది. అత్యారం తరవాత తప్పించుకున్నాడని



అంటున్నారు. చివరు

9లో



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025



బుధవారం 2-04-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 06 రూ॥ 6.00








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888


# మంత్రులను ,శాఖలను మార్చొద్దు!

## ఇప్పుడిప్పుడే పాలన పరుగందుకుంటోంది

- ఇప్పుడిప్పుడే శాఖల మీద మంత్రులు పట్టు సాధిస్తున్నారు
- అధికారులు చెప్పేవి నిజమో కాదో అర్థం చేసుకోగలుగుతున్నారు
- ప్రజల కోణంలో మంత్రులు నిర్ణయాలు తీసుకుంటున్నారు
- ఇంతలో మార్చితే మొదటికే మోసం వస్తుంది

- అధికారులలో అహం పెరుగుతుంది
- అధికారులలో మోనోపలి వస్తుంది
- మీడియా సంస్థలు కోరుకుంటే శాఖలు మార్చరు
- జర్నలిస్టులకు నచ్చనంత మాత్రాన మంత్రులను మార్చరు
- నాయకుల మధ్య విభేదాల కోసం తొందరపడొద్దు
- మంత్రులు తమ శాఖల మీద పట్టుకు కొంత సమయం పడుతుంది
- 15 నెలల సమయం చాలా చిన్నది
- గతంలో శాఖల మార్పులు జరిగిన సందర్భాలున్నాయి
- తక్కువ సమయంలో మార్చిన దాఖలాలు లేవు

- శాఖలు మార్చితే మంత్రులు మళ్ళీ పూర్తిగా అధికారుల మీద ఆధారపడాల్సి వస్తుంది
- ఆ శాఖల మీద పట్టుకు కుస్తీలు పట్టాల్సి వస్తుంది
- ఇంతలో పుణ్య కాలం గడిచిపోతుంది
- పొరపాటున కూడా అలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు
- ఎన్నికలకు ఏడాదిన్నర ముందే మళ్లీ రాజకీయాలపై దృష్టి పెట్టాల్సి వస్తుంది
- నిజం చెప్పాలంటే పరిపాలన సరిగ్గా చేసేది ఓ రెండు సంవత్సరాలు మాత్రమే
- ఇలాంటి సందర్భంలో మంత్రుల శాఖలు మార్చితే కథ మొదటికి వస్తుంది
- ప్రజలకు మంత్రులు దూరమయ్యే పరిస్థితి ఎదురౌతుంది
- మంత్రులు ఎప్పటికప్పుడు పని తీరు చూసుకోవాలి
- నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలి
- జిల్లాల ప్రగతిపై సమీక్షలు జరపాలి
- పార్టీ కార్యక్రమాలలో పాలు పంచుకుంటుండాలి
- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుండాలి
- ఇన్ని పనుల మధ్య శాఖలు మారితే అన్నింటికీ అంతరాయమే
- ప్రజా సమస్యలు గాలికి వదిలేయడమే!

హైదరాబాద్,నేటిధాత్రి:

కొత్త మంత్రులు త్వరలో కొలువు తీరనున్నారన్న వార్తలు ఊపందుకున్నాయి. రేపో, మాపో కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లుకూడా వార్తలు వస్తున్నాయి. గత కొంత కాలంగా త్వరలో, త్వరలో అనే వార్తలు నిజమయ్యే సమయం ఆసన్నమైంది. ఇంత వరకు బాగానే వుంది. కాని ఇటీవల కొంత మంది మంత్రులకు ఉద్వాసన తప్పదనంటూ కొత్త వార్తలు షికార్లుకొడుతున్నాయి. వాటికితోడు మంత్రుల శాఖల్లో కూడా మార్పులు వుండే అవకాశమందుంటూ కూడా రకరకాల పుకార్లు షికారు చేస్తున్నాయి. వీటిలో ఎంత వరకు నిజమందో లేదో? తెలియిదు? కాని మీడియా అత్యుత్సాహం మాత్రం ఎక్కువగా వుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో మంత్రులను తొలగించడం సాధ్యమౌతుందా? రెండోసారి మంత్రి వర్గ విస్తరణే ఇంత కాలం పట్టింది. ఒక వేళ ఇద్దరో, ముగ్గురినో మంత్రి వర్గం నుంచి తొలగిస్తే ఏర్పడే రాజకీయ అనిశ్చితి ఎలా వుంటుందనేది ఏ మాత్రం అవగాహన లేని మీడియా సంస్థలు తమ ఇష్టాను రీతిన వార్తలు రాసేస్తున్నాయి. వాటిని ప్రజలు కూడా నిజమే అనుకునేలా మసాలలు దట్టించి వార్తలు వండి వారుస్తున్నారు. నిజానికి అందులో ఏ మాత్రం నిజం లేదు. మంత్రులను మార్చే అవకాశాలు కనిపించడం లేదు. పైగా ఎవరైనా మంత్రులకు వున్న అదనపు శాఖలను కొత్త మంత్రులకు ఇచ్చే అవకాశం వుంటుంది. కాని ఏకంగా ఇప్పటి వరకు చూస్తున్న శాఖలను మార్చి, కొత్త శాఖలను పాత మంత్రులకు అప్పగించే పరిస్థితులు లేవు. వుండవు. ఒక వేళ పొరపాటున మంత్రుల శాఖలు మారితే అసంతృప్తి చెలరేగే అవకాశం వుంటుంది. నాయకులను బట్టి ప్రాధాన్యత శాఖలను అప్పగించడం పరిపాటి. అవే శాఖలను అటూ, ఇటూ మంత్రులకు మార్చితే పాలనా పరంగా నష్టం ఏర్పడే పరిస్థితులు ఎదురౌతాయి. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన కేవలం 15 నెలలు మాత్రమే అవుతుంది. మధ్యలో పార్లమెంటు ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలతో కొంత సమయం వృదా అయ్యింది. ఈ కొద్ది సమయంలోనే ఆయా మంత్రులు తమ శాఖలపై పట్టు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమయంలో మంత్రులను మార్చడం వల్ల ఉద్యోగ వర్గాలకు మరింత బలం చేకూర్చినట్లౌతుంది. ఉద్యోగ వర్గాల తిరుగుబాటుకు కూడా కారణమౌతుంది. ఇప్పుడిప్పుడే ప్రభుత్వానికి, మంత్రులకు అధికారులు ఇచ్చే సూచనలు, అందించే నివేదికలు సరైనవేనా..కాదా? అన్నది మంత్రులు పూర్తి స్థాయిలో తేల్చుకోలేని సందర్భాలే వున్నాయి. అలాంటి సమయంలో ఏకంగా మంత్రుల శాఖలు మార్చితే, మంత్రులు మొదటి నుంచి నేర్చుకోవాల్సి వుంటుంది. అప్పుడు పాలన గాడి తప్పుతుంది. రాష్ట్రంలో కొత్తగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనుకుంటున్నారు. సన్నబియ్యం రేషన్ ఇచ్చే కార్యక్రమం మొదలు పెట్టారు. బిసి రుణాలు ఇచ్చేందుకు నోటిఫికెషన్ విడుదల చేశారు. రికార్డు పద్దు ప్రవేశ పెట్టారు. వీటన్నింటికీ దృష్టిలో పెట్టుకొని మంత్రులు ఒక ప్రణాళికతో ముందకు వెళ్లేందుకు ఇప్పుడిప్పుడే సన్నాహాలు చేసుకుంటున్నారు. తమ శాఖలపై పూర్తి స్థాయి పట్టు సాదిస్తున్నారు. ఈ తరుణంలో ఒక వేళ మంత్రుల శాఖలు మారితే మళ్లీ పాలన మొదటికొస్తుంది. పాలన గాడితప్పుతుంది. మంత్రులనే మార్చితే సామాజిక వర్గాలలో అలజడి రేగుతుంది. రాజకీయం మరో వైపు దారి తీసుకుంటుంది. ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త తలనొప్పి నెత్తిన పెట్టుకున్నట్లౌవుంది. సలహాలు ఇచ్చే వారు ఇస్తారు. కాని వాటిని ఎలా స్వీకరించాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియందికాదు. కాని కొన్ని సార్లు పదే పదే కొంత మంది చెప్పే సూచనలు తీసుకోవాల్సి వస్తుంది. కాని మొదటికే మోసం వస్తుంది. గతంలో ఎన్టీఆర్ ఇలాగే చేశారు. దాంతో ఆయన పదవీ గండం తెచ్చుకున్నారు. ప్రాంతీయ పార్టీలో నిజానికి అలాంటి తిరుగుబాటు జరిగే అవకాశాలు వుండవు. కాని అదికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఎన్టీఆర్ అలాంటి ప్రయోగం చేశారు. ఫలితం అనుభవించారు. ఆనాడు లక్ష్మిపార్వతితోపాటు, కొంత మంది మంత్రులు చెప్పిన చెప్పుడు మాటలు ఎన్టీఆర్ వినడం వల్లనే ఆయనకు ఆ పరిస్థితి వచ్చిందన్న సంగతి తెలియంది కాదు. గతంలో చంద్రబాబు నాయుడు, వైఎస్.రాజశేఖరరెడ్డిలు మంత్రుల శాఖలు మార్చిన సందర్భం వుంది. కాని ఇలా అర్థాంతరంగా మార్చలేదు. అదును చూసి, పరిస్థితులను అవగాహన కల్పించుకొని చేశారు. పైగా అప్పుడు ఉమ్మడి రాష్ట్రం. మంత్రులుగా పనిచేసిన వారు అప్పట్లో ఎంతో కొంత అనుభవం వున్నవారు. అప్పటికే మంత్రిత్వ శాఖల్లో పట్టు వున్న వారు కావడం వల్ల శాఖలు మార్చినా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదు. కాని ఎన్టీఆర్ లాంటి నాయకుడు తీసుకున్న నిర్ణయం వల్ల మొత్తం క్యాబినేట్ మార్చేదాక వెళ్లింది. ఆయన పదవికే గండం వచ్చింది. ఒక్కసారి మంత్రిగా ప్రమాణం చేసిన ప్రతి నాయకుడు తనకిచ్చిన శాఖను సమర్ధవంతంగా పోషించిన నేతగా గుర్తింపు తెచ్చుకోవాలనకుంటారు. మంత్రిగా మంచి పేరు సంపాదించాలని చూస్తారు. కాని కొన్ని సార్లు అవరోదాలు ఎదురుకావొచ్చు. వాటిని అధిమించాలంటే కొంత సమయం పడుతుంది. పైగా మంత్రి అంటే రాజకీయాలకు అతీతులు కాదు. రాజకీయం చేస్తూనే మంత్రిగా కర్తవ్యం నిర్వర్తించాల్సివుంటుంది. ఆ సమయంలో అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సివుంటుంది. మంత్రుల ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలో తీసుకుంటారు. కాని ఉన్నతాధికారులు రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు చెబుతుంటారు. ఇక్కడే మంత్రుల పనితీరు ఆదారపడి వుంటుంది. సహజంగా మంత్రులు ఏ పనిచేయాలనుకున్నా అధికారులు ఆర్ధిక పరిస్థితులు సహకరించకపోవచ్చు. అనే సూచనలే చేస్తారు. అది వాళ్ల తప్పు కాదు. రాష్ట్రాన్ని అప్పుల వైపు నడవాలని ఏ ఉన్నతాధికారి అనుకోరు. కాని అదే ఉన్నతాదికారులు పనులు చేయడంలో కూడా కొంత మంది తీవ్ర జాప్యం చేస్తుంటారు. కొత్తగా మంత్రులైన వారిని తప్పుదోవ కూడా పట్టిస్తుంటారు. సరైన సమాచారం సకాలం ఇవ్వకుండా కాలయాపన చేస్తుంటారు. ఇలాంటి సమయంలో అధికారుల మీద మంత్రులు కేకలేయడం తప్ప మరేం చేయలేరు. వారిని మార్చుకునే అవకాశం కూడా రాకపోవచ్చు. ఎందుకంటే ఉన్నతాదికారుల సంఖ్య చాలా తక్కువగా వుంటంది. అటు నుంచి, ఇటు నుంచి అటు మార్చుకోవడం తప్ప వారిని పక్కన పెట్టే అవకాశం వుండదు. గత ప్రభుత్వ హాయాంలో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొన్న అదికారులే ఇప్పుడూ కూడా కీలకంగా పనిచేస్తున్నారు. అలాంటి అదికారుల మూలంగా కొంత మంది మంత్రుల పని తీరుపై ప్రభావం చూపుతుందని చెప్పక తప్పదు. ఇప్పుడిప్పుడే మంత్రులు తమ శాఖలపై పట్టు సాదిస్తూ, సంస్కరణలు చేసేందుకు సిద్దమౌతున్నారు. ఈ సమయంలో మంత్రుల శాఖలు మార్చితే ప్రభుత్వానికి చాలా ఇబ్బందులు ఎదురౌతాయి. ఒక్క మాటలో చెప్పాలంటే అదికారలు చేతుల్లో మంత్రులు కీలుబొమ్మలౌతారు. అదికారులు ఏది చెప్పిందే నిజమని నమ్మే పరిస్థితి వస్తుంది. అదికారుల్లో మోనోపలి మొదలౌతుంది. మంత్రి పనితీరు సరిగ్గా లేదంటూ ఆ శాఖ అధికారులే లీకులిచ్చి వార్తలు రాయించే పరిస్థితి వస్తుంది. గతంలో ఇలాంటివి అనేకం జరిగిన సందర్భాలున్నాయి. ఎందుకంటే ఒకశాఖలో తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు మాత్రమే మంత్రులను పక్కన పెడతారు. కాని మీడియా వార్తలను ఆదారం చేసుకొని మంత్రుల మార్పు సరైంది కాదు. ఒక వేళ అదే జరిగితే మంత్రుల శాఖలు మారిన మరు క్షణం నుంచి మళ్లీ మంత్రుల మీద కొత్త వార్తలు మొదలౌతాయి. ప్రతిపక్షాలకు ఆయుదాలౌతాయి. కోరికోరి ప్రభుత్వమే ప్రతిపక్షాల ముందు చులకనయ్యే పరిస్థితి ఎదురౌతుంది. నిజం నిష్టూరంగానే వుంటుంది. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికూడా ఒక సందర్భంలో నాకు మంత్రుల సహకారం సరిగ్గా లేదంటూ వ్యాఖ్యానించారు. వాళ్లను దారికి తెచ్చుకోవడం కోసమని శాఖలను మార్చితే మరింత వ్యతిరేకత మూటగట్టుకోవడం తప్ప మరొకటి వుండదు. ఏది ఏమైనా మంత్రుల శాఖల మార్పుల్లో తొందరపాటు నిర్ణయాలు మాత్రం తీసుకోవద్దు. సమస్యలు సృష్టించుకోవద్దు.




# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

బుధవారం 2-04-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 06 రూ॥ 6.00






# ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం



▶▶సన్న బియ్యం పథకం నిరుపేదలకు ఒక వరంలి

మొగుళ్ళపల్లి, నేటిధాత్రి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం నిరుపేదలకు ఒక వరం లాంటిదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తాసిల్దార్ సునీత డి ఎం ఎం ఓ డి సి ఎస్ ఓ తో కలిసి ప్రారంభించారు ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ను అందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంవత్సరం న్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఎమ్మెల్యే అన్నారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. అనంతరం మండలంలోని సిఎం రిలీఫ్ ఫండ్ 63 మంది లబ్ధిదారులకు రూ.17,63,500/చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో వైద్యము చేయించుకొని డబ్బు లేక



అవస్థలు పడుతున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు. ఈ కార్యక్రమములో సొసైటీ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ సీనియర్ నాయకులు మోటే ధర్మారావు తక్కలపల్లి రాజు క్యాథరాజు రమేష్ నీరటి మహేందర్ మండల కాంగ్రెస్ నేతలు, అధికారులు రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు

# మహిళలకు రక్షణగా షీ టీం

▶▶సిరిసిల్ల జిల్లాలో షీ టీం అవగాహన సదస్సు ఏర్పాటుచేసిన జిల్లా ఎస్పీ మహేష్.బి.గితే

సిరిసిల్ల: (నేటిధాత్రి)

సిరిసిల్ల జిల్లాలో మహిళల, విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళల,విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుంది. గడిచిన నెల రోజుల వ్యవధిలో జిల్లాలో విద్యార్థినిలను, మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 02 కేసులు, 07 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్.బి.గితే మాట్లాడుతూ.. విద్యార్థినులు, మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి షీ.టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం



వుండాలని సూచించారు. మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని, మరేక్కడైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విద్యార్థునులు, బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాస ంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు, పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

# టీ.ఎస్.జె.యు జిల్లా జర్నలిస్ట్ నాయకులను ఘనంగా సన్మానించిన సేవాలాల్ సేన జిల్లా కమిటీ

భూపాలపల్లి నేటిధాత్రి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా:కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు ఇటీవల ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా బంజారా సేవాలాల్ సేన జిల్లా కమిటీ నాయకులు కాకతీయ ప్రెస్ క్లబ్ లో టీ.ఎస్.జె.యు జిల్లా కమిటీ నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించుకోవడం జరిగిందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన టీ.ఎస్.జె.యు జిల్లా కమిటీ ఎన్నిక కావడం వారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది మరెన్నో



ఉన్నంతమైన పదవులు చేపట్టాలని మేము మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని అన్నారు బంజారా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్ ముఖ్య రూప్ సింగ్ సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాజు నాయక్ సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు నగవత్ రాజేందర్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా నాయకులు, ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు బండారి రాజు,సంయుక్త కార్యదర్శి కడపక రవి,ఆర్గనైజ్ సెక్రెటరీ చంద్రమౌళి,జిల్లా నాయకులు బొల్లేపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం




▶▶ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణీ

▶▶ధనవంతులే కాదు... పేదలు సన్న బియ్యం తినాలి

▶▶ముదిగుంట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ

▶▶ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

జైపూర్, నేటిధాత్రి:

తెలంగాణ రాష్ట్రంలో ఉగాది కానుకగా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దుగుట జ్యోతి మాట్లాడుతూ ఇప్పటివరకు ధనవంతులు తినే సన్నబియ్యం ఇకపై ప్రతి పేద కుటుంబానికి అందుబాటులోకి వస్తుంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని,పోషక విలువలతో కూడిన సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. అలాగే సన్న బియ్యం పథకం ప్రారంభించడం పేదలు అదృష్టంగా భావిస్తున్నారు. సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల రైతులకు కూడా మేలు జరుగుతుందని సరైన గిట్టుబాటు ధరలు కూడా వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుగుట జ్యోతి పాండరి, మాజీ ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మణ్ కాంగ్రెస్ నాయకులు చేలుకల పోశం,గుండా సురేష్ గౌడ్, కొట్టాల మల్లయ్య పోతుగంటి సుమన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వమత సమానత్వం మన దేశం

తిరుపతి(నేటి ధాత్రి):

రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు కు విచ్చేసిన డాక్టర్ వై .ప్రవీణ్ సర్వమత సమానమైన మన భారతదేశంలో 1949 నాటి నుంచే ఆనవాయితీగా దళిత ముస్లిం క్రైస్తవ లు కలిసి భోజనం చేయడం అన్నదికాలంగా జరుగుతుందని తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు తిజీవకోన మజీద్ ఏ మహమ్మదీయ లో దళిత ముస్లిం ఇఫ్తార్ విందు కు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్, భారతీయ దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు ధర శేఖర్, బీసీ కే పార్టీ జిల్లా అధ్యక్షులు బోకం రమేష్ ,ఏంజెఏసీ జాతీయ అధ్యక్షులు రఫీ హిందుస్తానీ ఈ మహమ్మద్ అలీ తిరుపతి ఈద్గా వైస్ చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హజ్రత్ మొహమ్మద్ మోహని 1949లో మొట్టమొదట దళిత ముస్లిం ఇఫ్తార్ విందు ప్రారంభించారు ,వారిని అనుసరిస్తూ తిరుపతిలోని జీవకోనలో మసీద్ ఏ మహమ్మదీయులో ప్రతి సంవత్సరం రంజాన్ చివరి వారంలో దళిత ముస్లింల ఇఫ్తార్ విందు కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది ,దీని ముఖ్య ఉద్దేశం కులం మతం జాతి



వివక్ష లేకుండా మానవత్వంతో ప్రతి ఒక్కరు సోదర భావంతో సమానత్వంతో మెలగాలని కులాలు కూడు పెట్టవని మతాలు మానవత్వం చూపవని కులాన్ని మతాన్ని ఏ విధంగా అయితే మనం మందిరానికి మసీదుకు వెళ్లేటప్పుడు చెప్పులు బయట వదిలేస్తామో అదేవిధంగా కులాన్ని మతాన్ని మన ఇంటి వరకు వదిలేసి సమాజంలో మనమంతా మానవత్వంతో మెలగాలని తద్వారా మన దేశ ప్రగతిని ప్రపంచ దేశాలకు చాటాలని ప్రపంచ దేశాలు మన దేశాన్ని ఆదర్శంగా తీసుకోవాలని భిన్నత్వంలో ఏకత్వం ఏకత్వంలో భిన్నత్వం సర్వమత సమానత్వమైన భారతదేశాన్ని చూసి ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని ప్రతి భారతీయుడు గర్వపడే విధంగా మెలగాలని దీని ముఖ్య ఉద్దేశం ఈ యొక్క కార్యక్రమంలో మసీద్ ఏ మహమ్మదీయ కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. అనంతరం తిరుపతి ముస్లిం ఈద్గా వైస్ చైర్మన్ గా ఎన్నికైన జీవకోనకు చెందిన ఈ మహమ్మద్ అలీ ని ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ దళిత సాహిత్య అకాడమీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ధనశేఖర్ ఏ ఎం జేఏసీ జాతీయ అధ్యక్షులు రఫీ హిందుస్తానీ ముస్లిం సహోదరులు దుస్సాలవాతో సన్మానించడం జరిగిందని హిందుస్తానీ ఆల్ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ (ఏ,యం జే ఏసి) జాతీయ అధ్యక్షులు రఫీ ఆ ప్రకటనలో తెలిపారు .

# అన్ని విధాలా గ్రామాల అభివృద్ధి



♦ఉపాధి హామీతో మెండైన అవకాశాలు

♦నియోజకవర్గంలో 63 లక్షలతో 187 పశువుల తొట్టెల నిర్మాణానికి భూమి పూజ చేపట్టిన ఎమ్మెల్యే అమర్

పలమనేరు(నేటి ధాత్రి):

గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం మండలంలోని కీలపల్లి పంచాయతీ జే.ఆర్. కొత్తపల్లిలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పశువులకు నీటి తొట్టెల నిర్మాణ భూమీ పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పూజలు చేసి పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గంలో 62 లక్షల రూపాయలతో 187 నీటి తొట్టెలను నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో రైతులకు ఎన్నో ఉపయోగకరమైన కార్యక్రమాలు చేసుకునేందుకు అవకాశం ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందని గ్రామాలలో రోడ్లు, మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డ్రామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ రవికుమార్, అసిస్టెంట్ పిడి ఎస్ రవికుమార్, ఎంపీడీవో సురేష్ కుమార్, తహసిల్దార్ మాధవరాజు, ఏపీవో శ్రీనివాసులు, ఏపీఎం హరినాథ్ లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాపరెడ్డి,నాగరాజు రెడ్డి, ఆల్ కుప్పం రాజన్న, మునస్వామి రెడ్డి, గిరిధర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మేకల వీరన్న యాదవ్



♦రాష్ట్ర టి పి సి సి, ఓ బి సి వర్కింగ్ ప్రెసిడెంట్

కేసముద్రం/ మహబూబాబాద్: నేటిదాత్రి

కేసముద్రం మున్సిపాలిటీ పరిధి కేసముద్రం విలేజిలో ఇటీవల అకాల మరణం చెందిన పశువుల పేద్దులు కుటుంబానికి రాష్ట్ర టిపిసిసి ఓబిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసముద్రం గ్రామ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కత్తెరసాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, మాజీ వార్డ్ మెంబర్ గుండు లక్ష్మీనారాయణ ,బోళ్ల కట్టయ్య ,బోళ్ల అశోక్, పెండ్యాల లక్ష్మణ్, ఉల్లి వెంకటేశ్వర్లు ,బొమ్మరబోయిన సతీష్, జీలకర్ర బాబు ,ఎస్కె యాకోబు, పశువుల సమ్మయ్య ,మరియు మృతుడి కూతుర్లు అల్లుళ్లు బోళ్ల ఉప్పలయ్య గుండు అశోక్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన దాడిని ఖండిస్తూ భూమి అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలి

కరీంనగర్, నేటిధాత్రి:

లంబాడా జేఏసీ చైర్మన్ భూక్య తిరుపతి నాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మీరు వేలం వేస్తున్నది హెచ్సియూ భూములను కాదు, హైదరాబాద్ ఊపిరితిత్తులను. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్సియూకి 2300 ఎకరాల భూమిని ఇస్తే, నేడు అదే పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆభూములను అమ్మడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. పాలన చేతకాక, పన్నులు రాబట్టక, భూములను అమ్మి జీతాలు ఇవ్వాలని చూస్తున్న రేవంత్ రెడ్డి, ఇలాంటి చేతగాని ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి “ప్రభుత్వ భూమి ఒక గుంట కూడా అమ్మకుండా చూస్తాం” అని చెప్పి, నేడు యూనివర్సిటీ భూములు ఎలా అమ్ముతున్నాడు. ఉద్యోగాలు భర్తీ చేయడం, పథకాలు ప్రజలకు అందించడం చేతగాక, ఈరోజు భూములను కాపాడాలని నిరసన తెలియజేసిన విద్యార్థులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి రాష్ట్రంలో ఒక నిర్బంధకాండ కొనసాగిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. నాడు యూనివర్సిటీలో రోహిత్ వేముల చనిపోతే రెండుసార్లు వచ్చిన రాహుల్ గాంధీ, ఈరోజు విద్యార్థులపై దాడి జరుగుతుంటే కనీసం స్పందించడం లేదేందుకో ప్రజాస్వామ్య వాదులారా, పర్యావరణ రక్షకులారా ఈరోజు యూనివర్సిటీ భూములను కాపాడడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. భూముల వేలం ప్రక్రియను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, విద్యార్థుల మీద పెట్టిన కేసులను



తక్షణమే ఎత్తివేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిరసన ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని బంజారా జేఏసీ చైర్మన్ భూక్యా తిరుపతి నాయక్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ



జైపూర్, నేటిధాత్రి:

చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి ఆదేశాల మేరకు మంగళవారం జైపూర్ మండలం మిట్టపెల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సన్నబియ్యం పంపిణీ రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. పేదల కోసం గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పటికీ ప్రజలు ఎవరు తినలేని పరిస్థితి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజల సమస్య ను గుర్తించి నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలుపరచడం జరిగిందని,అదేవిధంగా ప్రజలందరూ కూడా సన్నబియ్యం పంపిణీతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి కొరకు మిట్టపల్లి గ్రామంలో 35 లక్షల అంతర్గత సీసీ డ్రైనేజీలు,ఈజీఎస్ నిధుల నుండి 15 లక్షలు,రెండు కోట్ల రూపాయలతో నర్వ నుండి మిట్టపల్లి వరకు రోడ్డు నిర్మాణం,వ్యవసాయ రైతులకు ఇబ్బంది పడుతున్నారనీ 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు,ప్రజలు త్రాగునీరుకి ఇబ్బంది కలుగకూడదని ఐదు బోర్లుమంజూరు చేయడం జరిగిందనీ తెలిపారు. ప్రజల సమస్యలను క్షణక్షణం పరిశీలిస్తూ పేద నిరుపేద ప్రజలు ఇబ్బంది పడకుండా వారికి ఏ కష్టం వచ్చినా సమస్యను తీర్చుకుంటూ వారికి అండదండ నిలుస్తున్న ఎమ్మెల్యే కి కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం లింగయ్య,కామెర మనోహర్,అల్లూరి స్వామి,జంబిడి కిష్టయ్య,దూట శీను, చంద్రయ్య,మల్లేష్,గోదారి తిరుపతి,భీమిని తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ కుమార్ దీపక్

జైపూర్, నేటిధాత్రి:

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించడం జరిగినది. ఈ సందర్శనలో భాగంగా రాజీవ్ యువ వికాసము పథకంలో ఆన్లైన్లో చేసిన దరఖాస్తులు పరిశీలించడం జరిగింది. అలాగే ఎవరైనా ఆన్లైన్లో కాకుండా ఆఫ్లైన్ దరఖాస్తులు సమర్పించినచో వాటిని మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా పూర్తి చేసి ఆన్లైన్ చేయవలసినదిగా,ఇప్పటికే ఆన్లైన్ చేసినచో ఆ దరఖాస్తులు కార్యాలయంలో సమర్పించవలసిందిగా తెలియజేశారు. కార్యలయమునకు వచ్చిన దరఖాస్తులను సంబంధిత




పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాల వారీగా వేరు చేసి తదుపరి కార్యాచరణకు సిద్ధముగా ఉంచవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్, ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్,ఎంఈఓ శ్రీపతి బాబురావు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తో దళితుల ఐక్యత విచ్ఛిన్నం


శ్రీరాంపూర్,మంచిర్యాల, నేటిధాత్రి:

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లోని ఎయిమ్స్ స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం యూత్ విభాగం ముఖ్య నాయకుల సమావేశం బింగి సదానందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.నర్సింగ్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ చేతిలో కీలుబొమ్మగా మారి ఎస్సీ వర్గీకరణ పేరుతో విభజించి పాలిస్తూ దళితుల ఐక్యతను దెబ్బతీస్తూ మనువాదాన్ని ముందుకు తీసుకెళ్తూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న తరుణంలో ఆర్ఎస్ఎస్ బిజెపి నరేంద్ర మోడీ అడుగులకు, మడుగులకు ఎస్సీ వర్గీకరణ చేయాలని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగని వారి ప్రయోగశాలలో ఒక వస్తువుగా వాడుకుంటున్నారు. అనే నగ్న సత్యాన్ని తెలిసి కూడా వారి స్వార్థ రాజకీయ ఆర్థిక ప్రయోజనాల కోసం ఎస్సీ వర్గీకరణ కావాలని అసెంబ్లీలో బిల్లు పెట్టే విధంగా ఆ బిల్లును ఆమోదించేలా చేయడం దళితుల ఐక్యతను దెబ్బ తీయడమే



అని అన్నారు. ముఖ్యంగా మాల ఉపకులాలకు అన్యాయం చేయడమేనని,ఈ రాష్ట్రంలో ఎస్సీ కులాల జనాభా లెక్కలు లేవని 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేయడం బీజేపీ రాజకీయంగా కుట్ర చేసిందని రాజ్యాంగాన్ని మార్చి కుట్ర చేయడం లేదని మనువాదాన్ని ముందుకు తీసుకువెళ్లడం లేదని దళితుల ఐక్యతను ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసే కుట్రలు చేయకపోతే బిజెపి పాలిత రాష్ట్రాలలో ముందుగా ఎస్సీ వర్గీకరణ చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం గా ప్రశ్నిస్తున్నాము. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వాన్ని వ్యతిరేకిం చే కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో బిజెపికి మరియు మాదిగ సోదరులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లుగా ఉందని ఇది కేవలం ఓట్ల రాజకీయ కోసం మాత్రమే ఇకనైనా రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వర్గీకరణ ఆమోద బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

# సదుం మండలంలో పర్యటించిన చల్లా బాబు రెడ్డి



♦వేలాదిమందితో చల్లా బాబు రెడ్డి కి ఘన స్వాగతం పలికిన..

♦సదుం మండల ప్రజలు..

సదుం(నేటి ధాత్రి):

సదుం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శ్రీకాంత్ రెడ్డి తో పాటు వందలాది కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక ఈ సందర్భంగా వారికి పుంగనూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి (చల్లా బాబు రెడ్డి) వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మరియు వారి అనుచరులు మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దాడులు అవమానాలు గురించి వివరించి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి చూసి మేము పార్టీలో చేరుతున్నాం అని చెప్పి కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసి టిడిపి జెండాను సదుం మండలం లో రెపరెపలాడేలా చేస్తామని తెలిపారు..

# పబ్లిక్ ప్లేస్ లో పందుల షెడ్?



పబ్లిక్ ప్లేస్ లోనే పందుల పెంపకం నిర్వహిస్తున్న ఘనుడు.






**19వ డివిజన్ కాశీబుగ్గ, ప్రభుత్వ స్థలంలో అక్రమంగా పందుల షెడ్!!**

- ప్రభుత్వ స్థలంలో రేకుల షెడ్ వేయడానికి పర్మిషన్ ఎవరిచ్చారు?
- పందుల షెడ్ తొలగించండి. మున్సిపల్ అధికారులకు స్థానికుల విజ్ఞప్తి.
- పందుల షెడ్ నుండి వచ్చే దుర్వాసన వల్ల చుట్టూ పక్కల నివాసం ఉంటున్న వారికి ఇబ్బందులు..
- వరంగల్ నగర నడిబొడ్డున, కాశీబుగ్గ 19వ డివిజన్, కాశీబుగ్గ ప్రధాన రోడ్డు నుండి ఎస్ఆర్ నగర్ వెళ్ళే దారిలో, రోడ్డు పక్కన పార్క్ ఉంటుంది. పార్క్ గోడకు, రోడ్డుకు మధ్య ఉన్న స్థలంలో, అక్రమంగా రేకుల షెడ్ వేసి, పందుల పెంపకం చేస్తున్న పట్టించుకునే నాథుడు లేరు.
- పక్కనే ఉన్న పార్క్ లో చిన్న పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం వెళ్తే, ఈ పందుల షెడ్ వల్ల భరించలేని దుర్వాసన, దుర్గంధభరితమైన కలుషితమైన వాతావరణంలో పిల్లలు పార్క్ కు వెళ్ళలేని పరిస్థితి.
- ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పందుల కోసం వేసిన రేకుల షెడ్ తొలగించాలని స్థానికుల విజ్ఞప్తి..
- జనావాసాల మధ్య, పందుల కోసం రేకుల షెడ్ వేసి, షెడ్ ముందు రాత్రి పూట ఆటోలు పెట్టి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన తీరు..
- రాత్రి వేళ రోడ్డు మీద మహిళలు వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారింది. ఆటోల్లో కూర్చొని ఉంటున్న ఆకతాయిలు?
- స్థానిక 19వ డివిజన్ కార్పొరేటర్ కు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవట్లేదు అని వాపోతున్న స్థానికులు.
- పైసలు వచ్చే పనులకు పెద్ద వ్యాపారితో కలిసి దగ్గరుండి మరి పనులు "చేయడం".., ప్రజలకు ఇబ్బంది ఉండే ఇలాంటి షెడ్డును తొలగించే పని "చేయకపోవడం" ఏంటో? స్థానిక కార్పొరేటర్ కే తెలియాలంటున్న డివిజన్ ప్రజలు.
- పబ్లిక్ ప్లేస్ లో పందుల షెడ్? ఇదేంది అని అడిగితే దౌర్జన్యం చేస్తున్న షెడ్డు యజమాని.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అనడం కొసమెరుపు..
- కార్పొరేటర్ చొరవ తీసుకుని షెడ్ తొలగించి, పార్క్ పరిసరాలను శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

**కార్పొరేటర్ చొరవ తీసుకుని తొలగిస్తారా? లేదా? అనేది వేచి చూడాలి..**

## జార్ఖండ్‌లో రెండు గూడ్స్ రైళ్ల ఢీ

**ముగ్గురు లోకో పైలట్లు మృతి**



**రాంచీ,నేటిధాత్రి:**

జార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్‌లో మంగళవారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు గూడ్సు రైళ్లు ఢీకొన్న ఈ ఘటనలో లోకో పైలెట్లు ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో జరిగింది. ఫరక్కా నుంచి లాల్మాటియాకు వెళ్తున్న గూడ్స్ రైలు బర్హెట్‌లో ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఆ తర్వాత మంటలు చెలరేగి రెండు ఇంజిన్లకు మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో లోకో పైలెట్లు సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో ముగ్గురు సిఐఎస్ఎఫ్ జవాన్లు సైతం గాయపడినట్లు సమాచారం. ఇక ఈ విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. మంటల్ని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

## పాస్టర్ మృతిలో తప్పుడు ప్రచారం

- రాజమండ్రిలో వ్యక్తి అరెస్ట్..రిమాండ్
- పాస్టర్ మృతిపై వీడిన అనుమానాలు

**రాజమండ్రి,నేటిధాత్రి:**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి అరెస్ట్ అయ్యాడు. రాజమండ్రిలోని లలితా నగర్ ప్రాంత వాసి దేవబత్తుల నాగమల్లేష్ ని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారు. స్థానిక వీఆర్ఓ ఫిర్యాదు మేరకు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న మల్లేష్‌ని అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి మూడవ పట్టణ పోలీసులు తెలిపారు. కోర్టులో ప్రవేశ పెట్టిన మల్లేష్ కు రిమాండ్ విధించడంతో రాజమండ్రి జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై స్పష్టత వచ్చింది. బెజవాడలో ఉన్న 3 గంటలు ఏం చేశారనే దానిపై మిస్టరీ వీడింది. ఈ నెల 24న ప్రవీణ్ బెజవాడ మీదుగా రాజమండ్రి వెళ్తూ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. దీంతో బెజవాడ నగరంలో ఉన్న 200 సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు ప్రవీణ్.. విజయవాడ నగరంలో ఏం చేశాడనే విషయాన్ని గుర్తించి నివేదికను పోలీస్ కమిషనర్ (సీపీ)కి అందజేశారు పోలీసులు. విజయవాడ నగరంలో పాస్టర్ ప్రవీణ్ ఈ నెల 24న హైదరాబాద్ నుంచి రాజమండ్రి బయల్దేరుతూ గుంటుపల్లి నుంచి భవానీపురం వచ్చే మార్గంలో ఒకసారి బైకుపై నుంచి పడిపోయారు. ఈ సమయంలోనే ఆయన బుల్లెట్ హెడ్ లైట్ కూడా ధ్వంసమైంది.. ఆ తర్వాత భవానీపురంలో పెట్రోల్ బంకులో పెట్రోలు కొట్టించుకుని నగరంలో దుర్గగుడి ఫ్లై ఓవర్ మీదుగా బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పై ప్రయాణించి రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్నారు. రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్న తర్వాత అస్వస్థతకు గురైన పాస్టర్ ప్రవీణ్ అక్కడే ఉన్న గ్రీనరీ పార్క్ లో కూర్చున్నారు. 5.15 నుంచి 7.30 వరకు అక్కడే ఉన్న ఆయనను స్థానికంగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు వెళ్లి మంచినీరు అందించారు. పక్కనే ఉన్న టీస్టాల్ కు వెళ్లిన పాస్టర్ ప్రవీణ్ టీ తాగారు. ఇక, పాస్టర్ టీ తాగటానికి ముందు మొహం కడుక్కున్నారని టీస్టాల్ కార్మికుడు నాగార్జున తెలిపారు. ఇదే సమయంలో ప్రవీణ్ బుల్లెట్ హెడ్‌లైట్ ఊడిపోయి ఉండటంతో నాగార్జున తన హోటల్ లో ఉన్న తాడు తీసుకువచ్చి బిగించాడు. అయినప్పటికీ హెడ్ లైట్ ఊడిపోవటంతో వైరు వంటి దానితో కట్టడానికి నాగార్జున హోటల్‌లోకి, ఎస్ ఐ సుబ్బారావు తన జీపు వద్దకు వెళ్లారు.. అయితే, తిరిగి వచ్చే సమయానికి పాస్టర్ ప్రవీణ్ అక్కడ నుంచి బుల్లెట్‌తో సహా వెళ్లిపోయారు. నీరసంగా ఉన్నారని కాసేపు రెస్ట్ తీసుకుని వెళ్లాలని సూచించినా కూడా ప్రవీణ్ వినకుండా వెళ్ళిపోయాని నాగార్జున తెలిపారు. సుమారు 35 నిమిషాలపాటు– పాస్టర్ ప్రవీణ్ రామవరప్పాడు రింగు సెంటరులో ఉన్నట్టు గుర్తించారు. మొత్తం సీసీ టీవీ ఫుటేజ్ ను పోలీసులు సేకరించారు.

## కక్షపూరిత కేసులకు భయపడేది లేదు

- మా కుటుంబంపై కక్షతో వరుస కేసులు
- అయినా జగన్ వెంటే నడుస్తామన్న పేర్ని నాని




**మచిలీపట్నం,నేటిధాత్రి:**

తమపై ఎన్ని కక్షపూరిత కేసులు పెట్టినా భయపడేది లేదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మంగళవారం మచిలీపట్నంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో సివిల్ స్లపై శాఖలో ఎన్నడూ లేని విధంగా తమపై క్రిమినల్ కేసులు పెడుతున్నారంటూ వాపోయారు. అసలు చట్టం ప్రకారం ఎవరిపై పెట్టకూడని కేసులు తన కుటుంబంపై పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి వేధింపులు తనకు కొత్తేం కాదని.. కేసులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఎన్ని వేధింపులకు గురి చేసినా మాజీ సీఎం జగన్ ను వీడేది లేదని తేల్చి చెప్పారు. సివిల్ స్లపై శాఖ మంత్రి స్వయంగా వెళ్లి టన్నుల కొద్దీ రేషన్ బియ్యాన్ని పట్టుకుంటే వారిపై ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లి సీజ్ ది షిప్ అన్న కేసుల్లో కూడా ఎందుకు క్రిమినల్ సెక్షన్లు పెట్టలేదని అడిగారు. తనపై పెట్టింది వేధింపులు కేసు మాత్రమే అని.. అది చట్టం ప్రకారం క్రిమినల్ కేసు కాదన్నారు. ఇలాంటి బెదిరింపులకు తాను ఎన్నడూ భయపడలేదని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతల ఇళ్ల చుట్టూ పోలీసులే ఉంటున్నారని.. అరెస్ట్ చేయడమే వారి పనిగా మారిపోయిందన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జగన్ వెంటే ఉంటామని పేర్ని నాని తెలిపారు. కూటమి తప్పుల్ని ఎండగడుతూనే ఉంటామని అన్నారు. వైఎస్ఆర్ సిపి నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు మేలు చేయకుండా వ్యవస్థలను వేధింపులకు వాడుకుంటున్నారని మండి పడ్డారు. ప్రభుత్వానికి జరిగిన నష్టానికి రెట్టింపు సొమ్ము జమ చేశామని చెప్పారు. తన భార్యపై తప్పుడు సెక్షన్లు పెట్టి అరెస్ట్ చేయాలని చూశారని, ఆ సెక్షన్లు వర్తించవని జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు. తమ కుటు–ంబంపై తప్ప ఇప్పటివరకు ఎవరిపైనా క్రిమినల్ కేసు లేదని, 'స్వయంగా పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి 22 వేల టన్నుల బియ్యం పట్టుకున్నా కేసు లేదని అన్నారు. సీజ్ ద గోడౌన్ అన్నా ఎవరిపైనా క్రిమినల్ కేసు లేదని, వారిపై పెట్టింది కేవలం సిక్స్ఎ కేసు మాత్రమేనని పేర్నినాని స్పష్టం చేశారు.

## అత్యాచారం కేసులో మతబోధకుడికి జీవితఖైదు

**దోషిగా తేల్చి శిక్ష విధించిన మొహాలీ కోర్టు**

**చండీగఢ్,నేటిధాత్రి:**

అత్యారం కేసులో పంజాబ్‌కు చెందిన ప్రముఖ మతబోధకుడు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ బాజిందర్ సింగ్‌కు జీవితఖైదు పడింది. అత్యారం తరవాత తప్పించుకున్నాడని అంటున్నారు. చివరు పోలీసులకు చిక్కాడు. 2018లో ఓ యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడినందుకు గానూ ఇటీవల అతడిని మొహాలీ కోర్టు దోషిగా తేల్చింది. తాజాగా శిక్ష ఖరారు చేస్తూ..బాజిందర్ సింగ్‌కు జీవితఖైదు విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో ఐదుగురిని న్యాయస్థానం నిర్దోషులుగా తేల్చింది. అప్పట్లో ఈ కేసు సంచలనం రేపింది. బాజిందర్ సింగ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని జిరాక్‌పుర్‌కు చెందిన ఓ మహిళ 2018లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. విదేశాలకు తీసుకెళ్తానని ఆశపెట్టి అతడు తనను ఇంటికి ఆహ్వానించాడని బాధితురాలు తెలిపింది. అక్కడ తనపై లైంగిక దాడికి పాల్పడి.. ఆ దృశ్యాలను రికార్డ్ చేశాడని ఆరోపించింది. అతడి డిమాండ్లకు అంగీకరించకపోతే ఆ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తానని బెదిరించినట్లు తెలిపింది. ఆమె ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఇటీవల దిల్లీ ఎయిర్‌పోర్టులో అతడిని అరెస్టు చేశారు. అనంతరం విచారణ జరిపిన కోర్టు.. అతడిని దోషిగా తేల్చి జీవితఖైదు విధించింది. హరియాణాకు చెందిన బాజిందర్ సింగ్ 2012లో మతబోధకుడిగా మారాడు. జలంధర్, మొహాలిలలో ప్రార్థనా మందిరాలు ఏర్పాటు చేశాడు. అనతికాలంలోనే పాపులర్



అయిన సింగ్‌కు సోషల్ మీడియాలోనూ లక్షలాది ఫాలోవర్లు ఏర్పడ్డారు. అయితే, ఇతడిపై గతంలో అనేక ఆరోపణలు వచ్చాయి. అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుమార్తెకు నయం చేస్తానని డబ్బులు తీసుకున్నట్లు దిల్లీకి చెందిన దంపతులు 2022లో కేసు పెట్టారు. 2023లో సింగ్‌పై ఆదాయపు పన్ను సోదాలు కూడా చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో కపుర్తలాకు చెందిన మరో యువతి అతడిపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ పోలీసులను ఆశ్రయించింది. దీంతో అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. మొత్తానికి పోలీసులు అరెస్ట్ చేసి, కేసులు రుజువు చేయడంతో జీవితఖైదు పడింది.

## రాజకీయ లబ్ధి కోసం లేనిపోని ఆరోపణలు

- ప్రభుత్వాన్ని అప్రతిష్ట చేసే యత్నాలు
- బీజేపీ, బీఆర్ఎస్ ఉమ్మడిగా కుట్రలు
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

ఎటువంటి పరిస్థితుల్లోనూ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు నష్టం కలిగించే ప్రయత్నం చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోరని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ప్రతీ విషయాన్ని రాజకీయం చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే కుట్ర బీజేపీ, బీఆర్ఎస్ కలసికట్టుగా చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటు–న్నారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. అభివృద్ధి చెందే రాష్ట్రంలో



భూములు ఆదాయ వనరుగా మారాలని ప్రభుత్వం భావిస్తోందని, విద్యార్థులకు ఏమాత్రం నష్టం కలగకుండా ప్రభుత్వ విధానాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పక్కన ఉన్న సర్వే నెంబర్ 25లో గల 400 ఎకరాల భూమిని సీఎం రేవంత్ రెడ్డి కోర్టులో పోరాటం చేసి సాధించారని అద్దంకి దయాకర్ తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, న్యాయపరమైన మార్గంలోనే భూమిని రాబట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. ఈ భూమిని అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్ ఈ భూములను వేలం వేసి ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించాలని చూశారని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిందని అద్దంకి దయాకర్ గుర్తుచేశారు. అందువల్లే ఈ భూమి ఇప్పటికి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, విద్యార్థులకు నష్టం కలగకుండా రేవంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటు–న్నారని తెలిపారు. 1970లలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ 2500 ఎకరాల భూమిని కేటాయించారని అద్దంకి దయాకర్ తెలిపారు. కానీ ఇప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు విద్యార్థుల భావోద్వేగాలను రెచ్చగొట్టి తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని మండిపడ్డారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ విషయాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తున్నాయని అద్దంకి దయాకర్ ఆరోపించారు. విద్యార్థులను సెంటిమెంట్‌తో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రభుత్వంపై నెగటివ్ ప్రచారం చేయడమే వారి లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు బ్యాక్‌గ్రౌండ్‌లో జేసీబీలు, వన్యప్రాణులు ఉన్నట్లు– సోషల్ మీడియాలో కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అద్దంకి దయాకర్ తెలిపారు.

## సంక్షేమం పేరుతో..దివాళా తీయిస్తే ఎలా !

**డెస్క్,నేటిధాత్రి:**

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు..ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు...రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్ధం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిష్ఠంత చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్‌సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లోఓ ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు,భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోంది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు హైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. డబ్బులను వృధా చేసే ఓట్ల పథకాలకు పాతరేసినప్పుడే రాష్ట్రం అప్పుల ఊబినుంచి బయటపడగలదు. ఇది చంద్రబాబుకైనా మరెవ్వరికైనా వర్తిస్తుంది. సంక్షేమం పేరుతో అప్పులు చేసి, పందేరాలు చేయడం ఎంతమాత్రం కాదు. ఫ్రీ పథకాలను ఇకనైనా సమీక్షించడం క్షేమకరం.

# కుంకుమ పువ్వును ఇలా వాడితే.. డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదు..!

కుంకుమపువ్వు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాల్లో ఒకటి. నిజానికి కుంకుమ పువ్వును క్రోకస్ సాటివస్ అనే మొక్క పువ్వు పుప్పొడి నుంచి సేకరిస్తారు. ఈ పుప్పొడి రేకులను ఎండబెట్టి కుంకుమ పువ్వుగా చేస్తారు. కుంకుమపువ్వును ఆంగ్లంలో సాఫ్రాన్ అంటారు. కుంకుమపువ్వును రకరకాల స్వీట్లను తయారు చేయడం వాడుతారు. ఆయుర్వేదం పరంగా కూడా దీన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. కుంకుమపువ్వులో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, థయామిన్, ఫోలేట్, విటమిన్ బి6, కాపర్ వంటి పోషకాలు లభిస్తాయి. కుంకుమ పువ్వు ఆయుర్వేదంలో ఒక అద్భుతమైన ఔషధ మూలిక. అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడేందుకు కుంకుమపువ్వును తీసుకుంటారు. కుంకుమ పువ్వు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు

## నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది:

కుంకుమపువ్వులో ఒత్తిడిని తగ్గించే చాలా శక్తివంతమైన పదార్థాలు ఉన్నాయి, ఇవి మీ మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. మీరు బాగా ఎక్కువసేపు నిద్రపోవడానికి సహాయపడతాయి. మీకు నిద్రలేమి వంటి సమస్యలు ఉంటే, మీరు ప్రతిరోజూ కుంకుమపువ్వును తీసుకోవాలి. ఇది మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

## జీర్ణ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం:

ఔషధ గుణాలు కలిగిన కుంకుమపువ్వును తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు నయమవుతాయి. గ్యాస్, అజీర్ణం ఆమ్లత్వం మొదలైన వాటి నుండి ఉపశమనం వంటిది. కాబట్టి రోజూ పాలతో కుంకుమపువ్వును తినండి.

## కుంకుమపువ్వు కంటి చూపును మెరుగుపరుస్తుంది:

కుంకుమపువ్వు కళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. వయసు పెరిగే కొద్దీ దృష్టిలోపం ఉన్నవారు కుంకుమపువ్వు తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఇందులో క్రోసిన్ సఫ్రానల్ వంటి కెరోటినాయిడ్లు ఉన్నాయి, ఇవి కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

## జ్ఞాపకశక్తిని బలపరుస్తుంది:

ఆయుర్వేద వైద్య పద్ధతుల ప్రకారం, కుంకుమపువ్వు మానసిక శక్తిని పెంపొందించడంలో చాలా ప్రభావవంతమైనదిగా పరిగణించబడుతుంది. ఇందులో కుంకుమపువ్వులో ఉండే ప్రత్యేక యాంటీఆక్సిడెంట్లు అల్జీమర్స్



వ్యాధి లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి.

## బరువును తగ్గిస్తుంది:

ఒక చిటికెడు కుంకుమపువ్వు మీ ఆకలిని అరికట్టడంలో సహాయపడుతుంది, తద్వారా మీకు అతిగా తినే అలవాటు ఉంటే దానిని దూరం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కుంకుమపువ్వు తీసుకోవడం మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. .

## చర్మ సౌందర్యం పెంచుతుంది:

కుంకుమపువ్వులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, బ్లాక్ హెడ్స్ మచ్చలు వంటి చర్మ సంబంధిత సమస్యలను నయం చేయడంలో సహాయపడతాయి.

## కుంకుమపువ్వు ఎలా తీసుకోవాలి?

కుంకుమపువ్వును అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. పాలలో కుంకుమపువ్వు కలిపి త్రాగడం ఒక మంచి పద్ధతి. కుంకుమపువ్వులో అనేక ఆరోగ్యాన్ని పెంపొందించే లక్షణాలు ఉన్నాయి, కాబట్టి దీనిని అనేక సాంప్రదాయ ఔషధాలలో కూడా ఉపయోగిస్తారు. అయితే కుంకుమ పువ్వు అతిగా వాడితే అజీర్తి చేసే అవకాశం ఉంటుంది. అందుకే మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి కుంకుమపువ్వు ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసుకోవడానికి వైద్యుడిని సంప్రదించండి.



# వర్షాకాలంలో ఇమ్యూనిటీని పెంచే సూపర్ ఫుడ్స్ ఇవే..!

వర్షాకాలంలో బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్, ఇన్ఫెక్షన్‌లు దాడితో అస్వస్థతకు లోనయ్యే అవకాశం ఉంటుంది. ఈ కాలంలో మెరుగైన ఆహారం తీసుకోవడం ద్వారా ఇమ్యూనిటీని పెంచుకుని వ్యాధుల బారినపడకుండా చూసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. వాతావరణంలో మార్పులతో మన రోగనిరోధక శక్తి బలహీనపడే అవకాశం ఉండటంతో జలుబు, ఫ్లూ, కడుపుబ్బరం, డయేరియా వంటి అనారోగ్యాలు తలెత్తుతుంటాయి.

ఇక పోషకాలతో కూడిన కొన్ని సూపర్ ఫుడ్స్ ద్వారా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో ప్రధానంగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉండే అల్లం ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే జింజెరాల్ వంటి పదార్థాలు ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్ నిరోధిస్తాయి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండే కర్‌కుమిన్ అనే పదార్థం పసుపులో ఉండటంతో ఇది మన ఇమ్యూనిటీని బలోపేతం చేస్తుందని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఇక యాంటి మైక్రోబల్, యాంటీవైరల్ పదార్థాలు కలిగిన వెల్లుల్లి

**అల్లం**
**వెల్లుల్లిజి**
**పసుపుజి**
**సిట్రస్ పండ్లు**
**పెరుగుజి**
**బాదం**
**పాలకూరజి**
**గ్రీన్ టీ**
**పపాయజి**
**మష్రూమ్స్‌జి**

కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వర్షాకాలంలో తీసుకోవాల్సిన సూపర్ ఫుడ్స్ విషయానికి వస్తే..

# జింక్ లోపంతో ఇమ్యూనిటీ ఇబ్బందులు

శరీరంలో పలు కీలక విధులను నిర్వర్తించడంలో అత్యవసర పోషకం జింక్ అత్యంత అవసరం. జింక్ పలు మొక్కలు, జంతు సంబంధిత ఆహారాల్లో సహజంగా లభిస్తుంది. జింక్ సరైన రీతిలో శరీరానికి అందితే రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు గాయాలు సత్వరమే మానతాయి.

చర్మ ఆరోగ్యం మెరుగవడం, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు కణాల వృద్ధిలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. పాల ఉత్పత్తులు, గుడ్లు, తృణధాన్యాలు, చేపలు, నట్స్, మాంసం, పప్పుధాన్యాలు, కొన్ని కూరగాయల్లో జింక్ సమృద్ధిగా లభిస్తుంది.


జింక్ రోజువారీ అవసరాలకు తగినంతగా తీసుకోకుంటే ఆరోగ్యంపై పెనుప్రభావం చూపుతుంది. జింక్ లోపంతో తలెత్తే లక్షణాలను, లోపాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనలు పాటిస్తూ జింక్‌తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి.

## రోజూ జింక్ ఎంత పరిమాణంలో తీసుకోవాలి..!

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం పురుషులు రోజుకు 11ఎంజీ, మహిళలు 8ఎంజీ చొప్పున రోజుకు జింక్‌ను తీసుకోవాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు 11ఎంజీ, 12ఎంజీ తీసుకోవాలి.

## జింక్ లోపిస్తే తలెత్తే లక్షణాలు

జుట్టు ఊడిపోవడం
గాయాలు త్వరగా మానకపోవడం
లైంగికాసక్తి సన్నగిల్లడం
నిస్సత్తువజి
డయేరియాజి
కంటిచూపు సమస్యలు




# వర్షాకాలంలో పసుపు పాలు తాగితే లభించే బెనిఫిట్స్ ఇవే..

వర్షాకాలంలో ఎప్పుడు ఎటువంటి అనారోగ్యం వస్తుందో తెలియని పరిస్థితి. ఒకవైపు వర్షం కురుస్తుండటంతో మరోవైపు ఆఫీసుకు వెళ్లాలంటే బద్ధకించే పరిస్థితి ఉంటుంది. తప్పని సరి పరిస్థితులు బ్యాగు భుజానికి తగిలించుకుని బయలుదేరితే.. మధ్యలోకి రాగానే వచ్చే వర్షంలో తడిసి ఆఫీసుకు చేరుకుంటాం. ఇలా వర్షంలో తడవడం వల్ల జలుబు చేస్తుంది.. అటుపై జ్వరం వస్తుంది. జ్వరం వస్తే మెడికల్ లీవ్ పెట్టొచ్చు. కానీ ఎక్కువ రోజులు సిక్ అయ్యే పరిస్థితి రావద్దని వైద్య నిపుణులు చెబుతున్నారు.

రోజువారీగా వంటకాల్లో వాడే పసుపులో అద్భుతమైన ఔషధ గుణాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. వర్షాకాలంలో తరుచుగా వైరల్ ఇన్ ఫెక్షన్లు, చర్మ వ్యాధులు, నేత్ర సమస్యలు వస్తుంటాయి. పసుపు పాలల్లో కలిపి తీసుకుంటే అందులో ఔషధ గుణాలు రెట్టింపవుతాయని పలు పరిశోధనల్లో తేలింది. పాలలోని పోషకాలు, పసుపులోని ఔషధగుణాలు కలగలిపి అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంతోపాటు ఆరోగ్యాన్ని ఇస్తాయి. కనుక ప్రతి రోజూ ఒక గ్లాస్ పాలల్లో ఒక స్పూన్ పంచదార, చిటికెడు పసుపు కలుపుకుని తాగితే పలు బెనిఫిట్లు ఉంటాయి.

పసుపులో యాంటి సెప్టిక్, కర్కు మిన్ అనే పోషకాలు ఎక్కువ. పాలల్లో పసుపు కలిపి తీసుకోవడంతో ఊపిరితిత్తుల్లో కఫం కరిగిపోయి శ్వాస తీసుకోవడం తేలికవుతుంది. ముక్కు దిబ్బడతో తల పట్టేస్తే వేడివేడిగా పసుపు కలిపిన పాలు తాగితే రిలీఫ్ పొందొచ్చు. యాంటీ యాక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు ఎక్కువగా గల పసుపు తల నొప్పి, ఇతర నొప్పుల నుంచి రిలీఫ్ లభిస్తుంది.



మహిళలు నెలసరి వేళ అధిక రక్త స్రావం సమస్యతో బాధ పడుతుంటారు. అటువంటి వారికి పసుపు కలిపిన పాలు మంచి ఔషధం. శరీరంలో విడుదలయ్యే హార్మోన్ల వల్ల పొత్తి కడుపులో నొప్పి, ఇతర ఒంటి నొప్పులతో బాధ పడుతుంటారు. ఈ సమస్యల నుంచి రిలీఫ్ కావాలంటే రోజూ క్రమం తప్పకుండా పసుపు కలిపిన పాలు తాగితే అతి తక్కువ టైంలోనే రుతుస్రావ బాధలు తగ్గుతాయి. నిద్రలేమితో బాధ పడుతున్న వారికీ పసుపు కలిపిన పాలు స్లీపింగ్ టానిక్. పాలల్లోని సెరటోనిన్, మెలటోనిన్ లు, పసుపులోని వైటల్ న్యూట్రియెంట్స్ కలిసి మానసిక ఒత్తిడి తగ్గించడంతో హాయిగా నిద్ర పోవచ్చు.



# పరగడుపునే వెల్లుల్లి కలిపిన నీటిని సేవిస్తే సరి..

## బోలెడు బెనిఫిట్లు.. !

వెల్లుల్లి.. ప్రతి ఇంట్లో ప్రతి వంటలోనూ వాడతారు. చాలా మంది వెల్లుల్లి తినడానికి ఇష్ట పడరు కొందరికైతే దాని వాసన కూడా పడదు.. కానీ మనిషి ఆరోగ్యానికి వెల్లుల్లి దివ్యమైన ఔషధంగా పని చేస్తుంది. ఇందులో యాంటీ యాక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ వంటి పలు హెల్త్ బెనిఫిట్లు ఉన్నాయి. మానవుడిలో రోగ నిరోధక శక్తిని పెంపొందించడంతోపాటు శరీరాన్ని ఆరోగ్యకరంగా ఉంచడంలో వెల్లుల్లిలోని యాంటీ యాక్సిడెంట్లు కీలకంగా వ్యవహరిస్తాయి. జీర్ణక్రియకు మేలు చేసే వెల్లుల్లి గ్యాస్ వంటి సమస్యలను దరి చేరనివ్వదు.. అధిక రక్తపోటుతో బాధ పడే వారికి ఎంతో మేలు చేస్తుంది.

వెల్లుల్లిలోని ఎక్కువ పరిమాణంలో అడ్రినలైన్ రిలీజ్ చేయడంతో నాడీ వ్యవస్థ ఎంతో ఉత్తేజితం కావడంతో శరీరంలో జీవ క్రియ మెరుగు పరుస్తుంది. శరీరంలో పేరుకుపోయే క్యాలరీలను కరిగించేస్తుంది. కనుక ప్రతి రోజూ ఉదయం లేవగానే పరగడుపుతోనే వెల్లుల్లి రెబ్బలు నూరుకుని గోరు వెచ్చని నీటిలో కలుపుకుని తాగితే ఎంతో ప్రయోజనంగా మారుతుంది. వెల్లుల్లిలో ఉండే అలిసిన్ కెమికల్.. ఇన్‌ఫెక్షన్లతో పోరాడటంలో తోడ్పాటునిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు

# చేప కళ్లను తీసిపారేస్తున్నారా.. అయితే మీరు ఇది తెలుసుకోవాల్సిందే..!

చేపలు ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిలో ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్, ప్రొటీన్లు, విటమిన్లు ఇలా ఇంకా ఎన్నో పోషకాలు ఉంటాయి. అందుకే వైద్యులు చేపలను ఎక్కువగా తీసుకోవాలని చెబుతుంటారు. ఇది తెలిసి కూడా చాలామంది నాన్ వెజ్ ప్రియులు చేపల కంటే చికెన్, మటన్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. కొందరు ముళ్ళు ఉంటాయని భయపడితే, ఇంకొందరు ఇళ్లంతా కవుసు వాసన వస్తుందని దూరం పెడుతారు. ఇగ కొందరు చేపలు తిన్నా దాని తల భాగాన్ని పడేస్తారు. వాస్తవానికి చేపల తలలో అధిక పోషక విలువలు ఉంటాయి.

కొంత మంది చేప తల తింటారు. కానీ, ఆ తలలో ఉండే కళ్లను ఛీ అంటూ వదిలేస్తారు. నిజానికి ఆ కళ్ళల్లో కూడా అద్భుతమైన పోషకాలు ఉంటాయి. చేప కళ్లను తింటే కంటిచూపు మెరుగుపడుతుంది. కళ్లకు మాత్రమే కాదు, గుండె ఆరోగ్యానికి కూడా చేప కళ్లు చాలా మంచిది. చేప కళ్లలోని పోషకాలు గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. గుండెపోటు లాంటి సమస్యలను దూరం చేస్తాయి. అంతేగాక మెదడులో రక్త ప్రసరణను క్రమబద్ధీకరించడం ద్వారా పక్షవాతం లాంటి సమస్యలు రాకుండా తోడ్పడుతాయి.

ఆటిజం లాంటి మానసిక సమస్య నుంచి బయటపడేందుకు కూడా చేపల కళ్లు సహకరిస్తాయి. ఆటిజం ఉన్న వ్యక్తులు ఊరికెనే అలసిపోతారు. ప్రతి చిన్న విషయానికి ఆత్రుతను ప్రదర్శిస్తుంటారు. వీరిలో ఆసక్తి లోపం కూడా ఉంటుంది. అలాంటి వారు చేపల కళ్లు తింటే అందులో ఉన్న ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాదు మెదడు పనితీరు మెరుగై జ్ఞాపకశక్తి పెరుగుతుంది. భావోద్వేగాలను సమతౌల్యమవుతాయి. కడుపులో ఉండే దీర్ఘకాలిక యాసిడ్ మంట తగ్గుతుంది.



అదేవిధంగా చేపల కళ్లల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ప్రశాంతమైన నిద్రకు విటమిన్ డి ఉపకరిస్తుంది. ఇక ట్యూనా, సాల్మన్ చేపలు ఆరోగ్యానికి చాలా మంచివి. పైగా వాటిలో విటమిన్ డి మోతాదు మరింత ఎక్కువగా ఉంటుంది. చేపలు క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయి. జీర్ణ క్రియను మెరుగుపరుస్తాయి. నోరు, స్వర పేటిక, పెద్ద పేగు, క్లోమం వంటి అవయవాలకు వచ్చే క్యాన్సర్‌ను చేప మాంసం తగ్గిస్తుందని అమెరికన్ జర్నల్ ఆఫ్ టెక్నికల్ న్యూట్రిషన్ అధ్యయనం తెలిపింది.

# జొన్నలు మధుమేహులకే కాదు, హృద్రోగులకూ మేలు చేస్తాయి.. ఎలాగంటే..!

ఆరోగ్యం బాగుండాలంటే చిరుధాన్యాలకు మించిన ప్రత్యామ్నాయం లేదు. మధుమేహం, బీపీ లాంటి దీర్ఘకాలిక రోగుల సంఖ్య ఏటికేడు పెరిగిపోతుండటంతో చిరుధాన్యాలకు డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా కొర్రలు, అరికలు, జొన్నలు, రాగులు, సజ్జలు వంటి వాటిని జనం ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటిలో అన్నింటి కంటే ఎక్కువ ప్రయోజనకరమైనవి, మిగతావాటితో పోల్చితే తక్కువ ధరకు లభ్యమయ్యేవి జొన్నలు మాత్రమే. జొన్నలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో తెలుసుకుందాం..


జొన్నలతో లాభాలు..

1. జొన్నలతో చేసే ఏ పదార్థమైనా బలవర్ధకమైనదే. బియ్యం, గోధుమలతో పోల్చితే జొన్నల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. రోజూ జొన్నపిండితో చేసిన రొట్టెలు తినడంవల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అదేవిధంగా జొన్న గటక, జొన్న జావ, జొన్న అన్నం ఇలా ఏ రకంగా తీసుకున్నా జొన్నలతో మేలే జరుగుతుంది.
2. జొన్నల్లో ఇనుము, ప్రోటీన్లు, పీచు పదార్థాల్లాంటి పోషకాలు ఎక్కువ. కాబట్టి గుండె జబ్బులు రాకుండా అడ్డుకునే గుణం జొన్నల్లో ఉంది. గుండె జబ్బులు ఉన్నవాళ్లకు కూడా సమస్య తీవ్రం కాకుండా చూడటంలో జొన్నలు తోడ్పడుతాయి.



3. ఆరోగ్యానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్స్ జొన్నల్లో పుష్కలంగా ఉంటాయి. శరీరంలో ఉండే చెడు కొవ్వును తగ్గించే శక్తి జొన్నలకు ఉంది.
4. ఎముకలను బలిష్టంగా ఉంచేందుకు కావాల్సిన ఫాస్పరస్ జొన్నల్లో లభిస్తుంది. నరాల బలహీనతను తగ్గించే గుణం కూడా జొన్నలకు ఉంది.
5. రోజూ జొన్నలతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడంవల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వయసు పెరిగేకొద్దీ వచ్చే మతిమరుపు, కంటిచూపు మందగించడం లాంటి సమస్యలు కూడా జొన్నలు ఎక్కువగా వాడటంవల్ల తగ్గుతాయి.
6. జొన్నల్లో పిండి పదార్థం ఎక్కువగా ఉండటంవల్ల జీర్ణశక్తి పెంపొందుతుంది. జొన్నలు ఆహారంగా తీసుకోవడంవల్ల జీర్ణశక్తికి కావాల్సిన హార్మోన్‌లు కూడా వృద్ధి చెందుతాయి.

# 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం



న్యూఢిల్లీ,నేటిధాత్రి:
2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు-చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంబిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు




న్యూఢిల్లీ,నేటిధాత్రది:
దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఏకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్ధంగా ఉంది. కేంద్రప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు. ఏ కూటమిలో భాగస్వామ్యం కాని మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు. వీరంతా వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేస్తారా.. వ్యతిరేకంగా ఓటు- వేస్తారా అనేది చూడాల్సి ఉంది. వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు స్పీకర్ బీఏసీ సమావేశానికి పిలుపునివ్వగా విపక్షాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది.

# హైదర్‌గూడ క్వాటర్స్ వద్ద పోలీసుల మోహరింపు

## పలు పార్టీల పిలుపు నేపథ్యంలో అధికారుల చర్యలు

హైదరాబాద్,నేటిధాత్రి:
హెచ్‌సీయూకు వెళ్తామని ప్రజాప్రతినిధులు ప్రకటించిన సందర్భంగా హైదర్‌గూడ క్వాటర్స్ వద్ద పోలీసులు మోహరించారు. మంగళవారం వర్సిటీకి వెళ్లాలని బీజేపీ ఎమ్మెల్యేలు, నేతల బృందం నిర్ణయించింది. హెచ్‌సీయూ భూముల వేలాన్ని బీజేపీ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. పలువురు బీజేపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే హెచ్‌సీయూ మెయిన్ గేట్ దగ్గర ధర్నాకు సీపీఎం పిలుపునిచ్చింది. 400 ఎకరాల భూమి విషయంలో వివాదం కొనసాగుతోంది. మరోవైపు హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్ద కూడా బలగాలను మోహరించారు. అలాగే హెచ్‌సీయూ భూములపై విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. తరగతుల బహిష్కరణకు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. హెచ్‌సీయూ భూముల అమ్మకానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌సీయూ వద్ద ఆందోళనకు పిలుపునివ్వగా.. సీపీఐ పార్టీ మాత్రం దీనికి దూరంగా ఉంది. సీపీఐ అనుబంధ విద్యార్థి సంఘాలు అన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అలాగే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని బీఆర్‌ఎస్ పార్టీ కూడా ఖండించింది. కాంగ్రెస్ సర్కార్ ఆచీతూచి వ్యవహరించాలని, ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా రాబోయే తరాలకు ఏం మిగలదని.. దీనిపై సీఎం రేవంత్ పునరాలోచన చేయాలని, వెనక్కి తగ్గాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక బీజేపీ ఆధ్వర్యంలో హైదర్‌గూడ క్వార్టర్స్ నుంచి హెచ్‌సీయూ వద్దకు వెళ్లి నిరసన చేయాలని నిర్ణయించింది. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఒక బృందంలా ఏర్పడి హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బయలుదేరి హెచ్‌సీయూ భూముల వద్దకు చేరుకుని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించింది. అయితే ఎమ్మెల్యేలు వెళ్లేందుకు అనుమతి లేదంటూ పోలీసులు పెద్దఎత్తున హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు మోహరించారు. ఇప్పటికే ఆ భూములు ప్రభుత్వానివే అంటూ టీజీఐఐసీ ఆధారాలను బయటపెట్టింది. దీనికి సంబంధించి రెండు ప్రకటనలను విడుదల చేసింది. ప్రస్తుతం వివాదం నెలకొన్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్‌సీయూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి సర్కార్.. 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ సంతకం చేశారని తెలిపింది. సంబంధిత కాపీలను సీఎంవో విడుదల చేసింది. అయితే కంచగచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ ఖండించారు.

# సన్నబియ్యం పంపిణీలో తేడారాకుండా చూడాలి

## కలెక్టర్లను ఆదేశించిన సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్,నేటిధాత్రి:
సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.



# హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్,నేటిధాత్రి:
కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. దాంతో రేవంత్ సర్కారుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సంపద సృష్టించి పేదలకు ఇస్తాం



- ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు
- 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యం
- 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తాం

బాపట్ల,నేటిధాత్రి:
కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బాపట్ల జిల్లాలో పర్యటించిన సీఎం.. చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. 'గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్' అని చెప్పుకొచ్చారు.
మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు.
2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.
అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం



హైదరాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలను కోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

# విధ్వంసం మీ ఏకైక నినాదం!



హైదరాబాద్,నేటిధాత్రి:
అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్ల అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం



సిద్దిపేట,నేటిధాత్రి:
అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. నేటినుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ప్రభుత్వాన్ని అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించాలని కోరారు.

# వైసీపీ కార్యకర్త హత్య

## కుటుంబానికి జగన్పరామర్శ

అమరావతి,నేటిధాత్రి:
శ్రీ సత్యసాయి జిల్లాలోని రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో గత రెండు రోజుల క్రితం హత్యకు గురైన వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. లింగమయ్య కుమారుడు మనోహర్ తో ఫోన్లో మాట్లాడారు. తనకు ప్రాణహాని ఉందని జగన్ కి చెప్పిన లింగమయ్య కుమారుడు మనోహర్.. అన్ని రకాలుగా అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందిస్తామని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. ఈ వారంలో పాపిరెడ్డిపల్లికి వస్తానని వైఎస్ జగన్ పేర్కొన్నారు. వైసీపీ కార్యకర్త లింగమయ్య హత్యను మాజీ సీఎం జగన్ తీవ్రంగా ఖండించారు. లింగమయ్యను టీడీపీ నేతలు పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అన్యాయాలను ప్రశ్నించినందుకే హత్య చేశారని ఆరోపించారు. వైసీపీ కార్యకర్తలపై దాడులు చేయడం ఆపాలని చెప్పుకొచ్చారు. పోలీసులు అధికార పార్టీ నేతలతో కుమ్మక్కయ్యారు.. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని విమర్శించారు. లింగమయ్య కుటుంబానికి వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు.

# విదేశీ యువతిపై అత్యాచారం

## దర్యాప్తు చేస్తున్న పోలీసులు



హైదరాబాద్,నేటిధాత్రి:
రాష్ట్రంలో అత్యాచారాలు బాగాపెరిగిపోతున్నాయి. ఏదోవిధంగా యువతులను నమ్మిస్తున్న యువకులు దారుణాలకు ఒడిగడుతున్నారు. మొన్న ఓ ఆలయానికి వెళ్లిన యువతిని సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. దానిని మరువకముందే హైదరాబాద్ శివారులో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న యువతికి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ముగ్గురు యువకులు కార్‌లో ఎక్కించుకున్నారు. అనంతరం మీర్‌పేట్ దగ్గరలోని మందమల్లమ్మ దగ్గర.. సదరు యువతిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆ జర్మనీ యువతి పహాడీ షరీఫ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. మీర్‌పేట్ దగ్గర లిఫ్ట్ ఇస్తామని చెప్పి వాళ్లు కార్ ఎక్కించుకున్నట్టు ఆమె కంప్లైంట్లో వివరించింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. బాధితురాలు విదేశీ యువతి కావడంతో కేసును మరింత సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధిత యువతిని వైద్య పరీక్షల కోసం హాస్పటల్‌కు తరలించారు పోలీసులు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999